తపాలా సేవలు వినియోగించుకోవాలి

మాట్లాడుతున్న మంచిర్యాల జిల్లా సబ్ డివిజన్ ఏఎస్పీ రామారావు

జన్నారం, జూలై 31 : తపాలాశాఖ సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని మంచిర్యాల జిల్లా సబ్ డివిజన్ ఏఎస్పీ రాథోడ్ రామారావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పొనకల్‌లో బుధవారం డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి హాజరై, మాట్లాడారు. పోస్టాఫీసుల్లో ఇన్సూరెన్స్ పాలసీ వల్ల కలిగే లాభాలు, బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సుకన్య సంవృద్ధి, సేవింగ్ ఖాతాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన 213 మంచికి ఖాతాలు తెరిపించారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్టుమాస్టార్ సుధీర్‌కుమార్, మోటివేషన్ అధికారులు శ్రావణ్, భరత్, బీపీఎం వంగపెల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జక్కు భూమేశ్, మాజీ వార్డు సభ్యులు దుమల్ల రమేశ్, గంగన్న యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రసాభాసగా కౌన్సిల్ సమావేశం

రామకృష్ణాపూర్, జూలై 31 : క్యాతనపల్లి మున్సిపాల్ చైర్‌పర్సన్ జంగం కళ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశం రసాభాసగా సాగింది. 12 అంశాలు, ఒక టేబుల్ ఎజెండాను కమిషనర్ మురళీకృష్ణ సభ్యులకు చదివి వినిపించారు. మున్సిపల్ అధికారులను ప్రజా సమస్యలపై సభ్యులు ప్రశ్నించారు. పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడం లేదంటూ మండిపడ్డారు. వార్డులో ఏ కార్యక్రమం నిర్వహించినా సమాచారం ఇవ్వడం లేదన్నారు. గత నెల నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో నీటి సరఫరా, వీధి దీపాల మరమ్మతుల నిర్వహణ, మున్సిపల్ నర్సీ, లోక్ సభ ఎన్నికల నిర్వహణ కోసం టేబుల్ ఎజెండాగా రూ.4.18 లక్షలను కౌన్సిలర్ల ఆమోదం లేకుండా ఎలా పంపారని నిలదీశారు. సభ్యులకు కేవలం రూ.70 వేలు అని చెప్పి, ఎలా పెడుతారని చైర్‌పర్సన్, కమిషనర్‌ను ప్రశ్నించారు. వార్డుల్లోని సమస్యలను పరిష్కరించకుండా పెండింగ్‌లో ఎందుకు పెడుతున్నారో చెప్పాలని నిలదీశారు. మరణ ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఓ కౌన్సిలర్ ప్రశ్నించగా, తన వార్డులో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల కింద మంజూరైన పనులను ఎందుకు చేపట్టడంలేదని మరో కౌన్సిలర్ ప్రశ్నించారు. పలువురు అధికార, ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లకు కమిషనర్‌కు మధ్య కొంతసేపు వాగ్వాదం జరిగింది. ప్రతిపక్ష కౌన్సిలర్లు సమావేశాన్ని బహిష్కరించగా, అధికార కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లూ బయటకు వచ్చేశారు. కమిషనర్, వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి పిలువడంతో లోపలికి వెళ్లారు. చివరికి ఎజెండాలోని 13 అంశాలు ఆమోదం పొందకుండానే సమావేశం ముగిసింది.

సీజనల్ వ్యాధులపై చర్యలు తీసుకోవాలి

చెన్నూర్, జూలై 31 : చెన్నూర్ పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపాల్ చైర్‌పర్సన్ అర్చనాగిల్డా అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం చైర్‌పర్సన్ అర్చనాగిల్డా ఆధ్వర్యంలో బుధవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. పట్టణంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి అవసరమైన ప్రతిపాదనలకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ నవాజుద్దీన్, కౌన్సిలర్లు పోగుల సతీశ్, కమ్మల శ్రీనివాస్, వేల్పుల సుధాకర్, రేవెల్లి మహేశ్, నసీమా బేగం, చిలకమారి శరణ్య, జగన్నాథుల శ్రీనివాస్, జోడు శంకర్, దోమకొండ అనీల్, పెండ్యాల స్వర్ణలత, వేముల శారద, మేడ సవ్రంతి, నాయిని శ్యామల, కమిషనర్ గంగాధర్, అధికారులు పాల్గొన్నారు.

రెండు వరుసల్లో మొక్కలు నాటాలి

ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

ఆసిఫాబాద్ టౌన్, జూలై 31 : వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ప్రతిచోటా రెండు వరుసల్లో నాటాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. డీపీవో కార్యాలయంలో నిర్వహించిన వనమహోత్సవంలో ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్‌తో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా విభాగాల్లో ఉన్న స్థలాన్ని వినియోగించుకొని, జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. కొత్త రోడ్లను గుర్తించి, వాటి పక్కన నాటాలని సూచించారు. ఇప్పటి వరకు 60శాతం మొక్కల లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డీఎస్పీలు సదయ్య, కరుణాకర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ టౌన్ : జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో మొక్క నాటుతున్న కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, అధికారులు

కెరమెరి : పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్క నాటుతున్న ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య

ప్రతి మొక్కనూ రక్షించాలి : డీఎస్పీ సదయ్య

కెరమెరి, జూలై 31 : వనమహోత్సవం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కనూ రక్షించేలా చూడాలని ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, పలు రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసు వివరాలను తెలుసుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం నిర్వహించారు. ఆయన వెంట వాంకిడి సీఐ శ్రీనివాస్, కెరమెరి ఎస్ఐ విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, జూలై 31: వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ కాగజ్‌నగర్ డివిజన్ మేనేజర్ శ్రావణి అన్నారు. కాగజ్‌నగర్ మండలం రాస్పల్లి ప్లాంటేషన్ ఆవరణలో రాస్పల్లి జడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులతో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఏటూకూరి శ్రీనివాస రావు, ప్లాంటేషన్ మేనేజర్లు వనిత, లక్ష్మణ్, సునిత, డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ దుర్గం రాకేశ్, సిబ్బంది రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(యూ), జూలై 31 : మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల ఆవరణలో విద్యార్థులతో మండలాభివృద్ధి అధికారి కుడిమెత సుధాకర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పీడీ ఆత్రం ధర్మారావు, ఎస్ఆర్పీ ఆర్కాలాల్ షావ్, విద్యార్థులు ఉన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం

హాజీపూర్, జూలై 31 : ఉద్యోగులకు బదిలీలు సహజమని హాజీపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎండీవో) మధుసూదన్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్, సబార్డినేటర్లు, కార్యదర్శులు, మండల ప్రత్యేక అధికారి(డీఈవో) యాదయ్యతో పాటు, బదిలీపై వచ్చిన కార్యాలయ సూపరింటెండెంట్, కార్యాలయ సబార్డినేటర్లు, కార్యదర్శులకు బుధవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రావ్ దేశ్ పాండే, డిప్యూటీ తహసీల్దార్ హరిత, ఎంపీవో శ్రీనివాస్ రెడ్డి, ఈజీఎస్ ఏపీవో మల్లయ్య, కార్యాలయ సూపరింటెండెంట్ బాలకృష్ణ, బదిలీ అయిన, బదిలీపై వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు.

మోడీ ఆశ్రమపాఠశాలలో..

కెరమెరి, జూలై 31 : మోడీ ఆశ్రమోన్నత పాఠశాల హెచ్ఎం ప్రేంసింగ్, లలితమ్మనను ఏటీడీవో పురుశోత్తం, జీసీడీవో శకుంతల ఘనంగా సన్మానించారు. గిరిజన సంక్షేమ శాఖలో ప్రధానోపాధ్యాయుడిగా ప్రేంసింగ్ చేసిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంతకుముందు ఆయా పాఠశాలల కాంప్లెక్స్ ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, మాజీ జడ్పీటీసీ ఆత్రం లక్ష్మణ్‌రావ్, గ్రామ పటేల్ ఆత్రం రాజు, పాఠశాల సిబ్బంది, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



హాజీపూర్ : బదిలీపై వెళ్తున్న సూపరింటెండెంట్‌ను సన్మానిస్తున్న ఎంపీడీవో, అధికారులు

నస్పూర్, జూలై 31 : మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 11 మంది అధ్యాపకులు బదిలీ అవగా, వారిని కళాశాలలో ప్రిన్సిపాల్ చక్రపాణి ఘనంగా సన్మానించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నస్పూర్, జూలై 31 : కలెక్టర్ కార్యాలయ డ్రైవర్ మహమ్మద్ వలీ విరమణ పొందగా, దంపతులను కలెక్టర్ కుమార్ దీపక్ సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతీలాల్, పరిపాలన అధికారి రాజేశ్వర్, పర్యవేక్షకులు సంతోష్, మధుసూదన్, సతీశ్‌కుమార్, రాఘవేంద్రరావు, అరవింద్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికీ విరమణ తప్పనిసరి

ఆసిఫాబాద్ టౌన్, జూలై 31 : ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో విరమణ తప్పనిసరి అని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దాసరి వేణు పేర్కొన్నారు. జిల్లా ఖజానా అధికారి జాడి రాజేశ్వర్, ఎస్‌టీవో కే వినోద్‌కుమార్ విరమణ పొందగా, బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా ఖజానా అధికారిగా పని చేస్తూ విరమణ పొందిన రాజేశ్వర్ 37 ఏళ్లుగా వివిధ హోదాల్లో పనిచేసి, అందరితో మర్యాదగా వ్యవహరించడం అభినందనీయమన్నారు. జిల్లా ఉప ఖజానా అధికారి భానుమతి, ఉద్యోగులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్, చెత్త కనబడకుండా చూసుకోవాలి

జైపూర్, జూలై 31 : గ్రామాల్లో రోడ్లపై ప్లాస్టిక్, చెత్త కనపడకుండా చూడాలని డీపీవో వెంకటేశ్వర్‌రావు అన్నారు. మొబైల్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా బుధవారం మండలంలోని మిట్టపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో తిరుగుతూ పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటా తిరుగుతూ తడి, పొడిచెత్త సేకరించాలన్నారు. నర్సరీల్లోని ప్రతీ బ్యాగు తడిసేలా ఉదయం సాయంత్రం నీళ్లుపట్టాలని తెలిపారు. సెగ్రిగేషన్ షెడ్‌ను సందర్శించి, కంపోస్టు ఎరువు తయారీ ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని సూచించాఉరు. అనంతరం ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీపతిబాపు, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన

జన్నారం, జూలై 31 : పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా మండలంలోని కలమడుగు గ్రామ రైతు వేదికలో బుధవారం తహసీల్దార్ రాజామనోహర్‌రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. పౌరుల హక్కులు, బాధ్యతలు, బాల్యవివాహాల నిర్మూలన, కుల వివక్షత, అంటరానితనంపై వివరించారు. ఎస్ఐ రాజవర్ధన్, కార్యదర్శులు, హాస్టల్ వార్డెన్, ఏఈవో, గ్రామస్తులు పాల్గొన్నారు.

దండేపల్లి, జూలై 31 : దండేపల్లి మండలం ధర్మరావుపేటలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేంచంద్, ఆర్ఐ భూమన్న, జిల్లా అట్రాసిటి జిల్లా కమిటీ సభ్యులు బచ్చల అంజన్న, రెవెన్యూ, పోలీసు అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, జూలై 31 : మండల కేంద్రంలోని జీపీ కార్యాలయంలో పౌర హక్కుల గురించి గ్రామస్తులకు తహసీల్దార్ మునావర్ షరీఫ్ అవగాహన కల్పించారు. డిప్యూటీ తహసీల్దార్ మస్కూర్ అలీ, ఏఎస్ఐ యాదవ్, కార్యదర్శి ఆసీఫ్ అలీ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు క్రికెట్ ఎంపిక పోటీలు

బెల్లంపల్లి, జూలై 31 : తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏఎంసీ గ్రౌండ్‌లో గురువారం మంచిర్యాల జిల్లాస్థాయి క్రికెట్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, కో-ఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు, కోచ్ జాడి శేఖర్ తెలిపారు. అండర్-19, 23 విభాగాల్లో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రతిభ చూపి క్రీడాకారులను జోనల్ పోటీలకు ఎంపిక చేస్తామని వెల్లడించారు. అనంతరం హైదరాబాద్‌లో టోర్నీకి ఎంపిక చేస్తామని తెలిపారు. క్రీడాకారులు ఉదయం 8 గంటలకు ఆధార్ కార్డు, తెల్లని దుస్తులు, క్రికెట్ కిట్‌తో హాజరవావలని సూచించారు. వివరాలకు 85558 78258, 79810 98099 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

సిర్పూర్(టీ)లో వర్షం

సిర్పూర్(టీ), జూలై 31 : మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాలోల బుధవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు భారీ వర్షం కురిసింది. పలు కాలనీల్లో ఇండ్లలోకి నీరు చేరింది. మండలకేంద్రంలోని పలు రోడ్లపై నుంచి వరద ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బందులుపడ్డారు.

మాజీ ప్రజాప్రతినిధులకు సన్మానం

జన్నారం, జూలై 31 :మండలంలోని మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ మాదాడి సరోజన, పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేశ్, మాజీ ఎంపీటీసీ గుండవరపు హరణిమధుసూదన్‌రావును గౌడ సంఘం ఆధ్వర్యంలో పొనకల్ టౌన్ అధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్‌గౌడ్, మూల భాస్కర్ గౌడ్, గర్రెపెల్లి శంకర్‌గౌడ్‌లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో లింగన్నగౌడ్, రమేశ్‌గౌడ్, వీ నర్సాగౌడ్ పాల్గొన్నారు.

పొనకల్ బంజరుదొడ్డికి పశువులు

జన్నారం, జూలై 31 : పొనకల్ పంచాయతీలోని ప్రధాన రోడ్డుపై తిరుగుతూ ప్రమాదాలకు కారణమవుతున్న పశువులను బుధవారం కార్యదర్శి రాహుల్ ఆధ్వర్యంలో సిబ్బంది బంజరుదొడ్డికి తరలించారు. పశువులను రోడ్లపైకి వదలవద్దని ప్రచారం చేసినా స్పందించకపోవడంతో చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఒక్కో పశువుకు రూ.వెయ్యి జరిమానా చెల్లించి తీసుకెళ్లాలని సూచించారు.

ట్రస్మా నూతన కార్యవర్గ సమావేశం

నస్పూర్, జూలై 31 : నూతనంగా ఎన్నికైన ట్రస్మా సభ్యుల ప్రమాణ స్వీకారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్‌రావు హాజరై, జిల్లా అధ్యక్షుడు సిద్ధయ్య, ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, కోశాధికారి చంద్రమోహన్‌గౌడ్‌తో ప్రమాణం చేయించారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల మంది ఉపాధ్యాయులకు బడ్జెట్ పాఠశాలల ద్వారా ఉపాధి కల్పిస్తున్నామన్నారు. అనంతరం సభ్యులను సన్మానించారు. ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్‌రావు, రాష్ట్ర ముఖ్య సలహాదారుడు యాదగిరి శేఖర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి, వామన్‌రావు, రాజు, సత్యనారాయణ, విష్ణువర్ధన్‌రావు, శరత్‌కుమార్, కేశవరెడ్డి, ఆదినాథ్, పద్మచరణ్, కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

లక్షెట్టిపేట, జూలై 31 : లక్షెట్టిపేట పట్టణంలోని గోదావరి ఒడ్డున గల శ్రీ గంగమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. అమ్మవారి మెడలో బంగారు పుస్తెలతో పాటు, వెండి ప్లేటు, హుండీ డబ్బు గుర్తు తెలియని దొంగలు దోచుకుపోయారని, వీటి విలువ సుమారు రూ.10 వేలు ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు లక్షెట్టిపేట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం ఉదయం మంచిర్యాల క్లూస్‌టీం బృందం వచ్చి, ఫింగర్ ప్రింట్స్ సేకరించి విచారణ చేపడుతున్నారు.

ధర్మదీక్ష పోస్టర్ విడుదల

బెల్లంపల్లి, జూలై 31 : మాదిగ సంఘాల మహాకూటమి ధర్మ దీక్షా పోస్టర్‌ను మున్సిపల్ కార్యాలయంలో బుధవారం టీపీసీసీ కార్యదర్శి చిలుముల శంకర్‌తో కలిసి చైర్‌పర్సన్ జక్కుల శ్వేత విడుదల చేశారు. 5న ఢిల్లీలో నిర్వహించే ధర్మ దీక్షకు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్లు గెల్లి రాజలింగు, బొడ్డు విజయ తిరుమల, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఆదర్శవర్ధన్‌రాజు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి ఇరిగిరాల భాస్కర్, మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి రేగుంట రాజలింగు, నాయకులు లోకేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

కౌటాల, జూలై 31 : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస రావు అన్నారు. మండల కేంద్రంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాల్లో బుధవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు రైతుల పంటలు పోయాయని, మళ్లీ విత్తనాల కోసం వచ్చినప్పుడు నకిలీ, కాలం చెల్లినవి ఇవ్వకూడదని సూచించారు. పలు దుకాణాల్లోని రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి పాలకుర్తి రాజేశ్ ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగి తీగ చోరి

చెన్నూర్ రూరల్, జూలై 31 : సుద్దాల గ్రామ వాగు సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో గల రాగి తీగ చోరికి గురైందని రైతులు శెగ్గం మల్లయ్య, బైరి రామయ్య తెలిపారు. తమ పంట పొలాల విద్యుత్ మోటర్ల కోసం ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసుకున్నామని పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ తీగలను తొలగించి, ట్రాన్స్‌ఫార్మర్‌ను పగలగొట్టి తీగను ఎత్తుకెళ్లారని వాపోయారు. సంబంధిత అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు

విద్యాదాఘాతంతో ఇల్లు దగ్ధం

ఆసిఫాబాద్ టౌన్, జూలై 31 : మండలంలోని అంకుసాపూర్ పంచాయతీ పరిధి రవిచంద్ర కాలనీలో కొండం చిన్నక్కకు చెందిన ఇల్లు బుధవారం విద్యుదాఘాతంతో దగ్ధమైంది. ఇంట్లోని రూ.1.50 లక్షల నగదు, తులం బంగారం, 15 తులాల వెండి, బీరువా, ఫ్రిడ్జ్ తదితర వస్తువులు పూర్తిగా కాలిపోయాయని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరుతున్నది.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I,SUDHAVENI PRATHYUSHA, Date of Birth: 19/05/1989, W/o. Sudhaveni Bhuma Goud ,R/o. H.No.2-45, Vil & Post: Thimmapur, Mandal: Bhainsa, District: Nirmal, State: Telangana, Pin:504109. That in Army service record where in my name has been recorded as **S PRATYUSHA GOUD** instead of correct name **SUDHAVENI PRATHYUSHA** vide affidavit before the Notary, Nirmal on 26 July 2024.

CHANGE OF NAME

By this deed I, the undersigned **REGUNTA RAVI S/o REGUNTA RAJESHWAR** (New name) previously Called **REGUNTA BHOJANNA S/o. REGUNTA RAJESHWAR** (Old name), doing- Nil. (give profession or vocation) and Resident of H.No.2-3-293, Bangalpet Street of Nirmal Town & Mandal. District Nirmal, State Telangana, INDIA, (address) solemnly declare **REGUNTA RAVI**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఎస్జీటీలకు న్యాయం చేయాలి

సభ్యత్వ నమోదు అందజేస్తున్న రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు

దండేపల్లి, జూలై 31 : ఎస్జీటీలకు ప్రభుత్వం న్యాయం చేయాలని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కొండు జనార్దన్, అప్పాల మనోహర్ డిమాండ్ చేశారు. రెబ్బెన్‌పెల్లి, గూడెం, వెల్గనూర్ జడ్పీ ఉన్నత పాఠశాలల్లో బుధవారం పీఆర్టీయూటీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు వెంటనే మంజూరు చేసి, పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు రావనవేణి రవి, మల్యాల మల్లేశ్, నరేందర్, వెంకటమల్లు, రాజమౌళి, షరీపుద్దీన్, వినోద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కార్డన్ సెర్చ్

కాసిపేట, జూలై 31 : కాసిపేట మండలం లంబాడీతండా(కే)లో బుధవారం ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతీ ఒక్కరి ఆధార్, గుర్తింపు కార్డులను పరిశీలించారు. బైకులు, ఆటోల ఆర్సీ, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తనిఖీ చేశారు. ధ్రువపత్రాలు లేని, నంబర్ ప్లేట్ లేని 35 బైకులు, 3 ఆటోలను గుర్తించి, అక్కడికక్కడే సరిచేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, కాసిపేట ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు, మందమర్రి, బెల్లంపల్లి ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ ఫోర్స్ మొత్తం 40 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రెబ్బెన, జూలై 31 : రెబ్బెన మండలం సింగల్‌గూడలో బుధవారం సాయంత్రం సీఐ చిట్టిబాబు ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇండ్లలో తనిఖీ చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సీఐ సతీశ్, ఎస్ఐలు చంద్రశేఖర్, సాగర్, రమేశ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల విద్యాసామర్థ్యాలు పెంచాలి

కౌటాల, జూలై 31 : విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పెంచేలా బోధన చేయాలని ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి గావుడే హనంతు ఉపాధ్యాయులకు సూచించారు. కౌటాల జడ్పీ ఎస్ఎస్‌లో బుధవారం కౌటాల, ముత్తంపేట, గుండాయిపేట కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు విజయ్, సంపత్, ప్రదీప్, జ్ఞానేశ్వర్, జిల్లా ఆర్పీ శ్రీనివాస్, కౌటాల హెచ్ఎం నారాయణ సింగ్, సీఆర్పీలు ప్రకాశ్, రవి, దేవన్న, లాలాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధితుడికి పరిహారం

మంచిర్యాల అర్బన్, జూలై 31 : నిర్లక్ష్యంగా వాహనం నడిపి యాక్సిడెంట్‌కు కారకుడైన ఓ వ్యక్తికి రూ.వెయ్యి జరిమానా, బాధితుడికి రూ.7 వేల పరిహారం ఇవ్వాలని మంచిర్యాల రెండో అదనపు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి నిరోష బుధవారం తీర్పునిచ్చారని మంచిర్యాల పట్టణ సీఐ బన్సీలాల్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. 2021, డిసెంబర్ 15న మంచిర్యాలకు చెందిన బాలుడు అభిరాం సైకిల్‌పై స్కూల్ నుంచి తిరిగివస్తుండగా, మందమర్రికి చెందిన పాదం సాయికుమార్ బైక్‌పై అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఢీ కొట్టాడు. తీవ్రగాయాలవడంతో సాయికుమార్ ఆ బాలుడిని మంచిరాయల ప్రభుత్వ దవాఖానలో చేర్పించి వెళ్లిపోయాడు. విషయం తెలుసుకున్న బాలుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సాయికుమార్‌ను అరెస్టు చేసి, కోర్టులో హాజరుపర్చగా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీందర్ సాక్షులను ప్రవేశపెట్టి వాదనలు వినిపించారు. నేరం రుజువకావడంతో జడ్జి తీర్పునిచ్చారు.

మల్టీజోన్ సబ్-రిజిస్ట్రార్ల బదిలీ

హాజీపూర్, జూలై 31 : మల్టీజోన్‌లో సబ్-రిజిస్ట్రార్లను బదిలీ చేస